బ్రహ్మవిలాసము



మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట, రాజమహేంద్రవరం - 533 101.

SIMHA VIDYA SERIES.

బ్రహ్మాబిలము.

గుంటూరు,

చంద్రికా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి

ప్రచురింపఁబడినది.

1922 సం॥

శ్రీ ర స్తు.

బ్రహ్మబిల...

శ్రీమదఖండ సచ్చిదానంద ని... పర
మాత్మకు బ్రహ్మబిలమే నివాసస్థానము.

1. సీ॥ నీలతోయదమధ్య నీవారశూకవత్
పరిపూర్ణ కాంతిచే బ్రబలియుండు
శంపాలతలభాతిఁ జటులప్రకాశమై
చంచరీకమురీతిఁ జెలఁగుచుండు
కరికుంభమధ్యస్థ ఘనమౌక్తికద్యుతుల్
వెలయఁబ్రకాశమై యలరుచుండు
ఋతుశరత్కాలంబు రూఢిగావ్యాపింగునట్లు వెలుఁ
చంద్రచంద్రికలీలఁ జెలఁగుచుండు ...కుంభ
పద్మగర్భోదయంబైన భానుపగిది
పటిమ దీపించుఁజటులమహాత్పద్మమందు
పరమహంసవిహారచిత్ప్రణవధార
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ పద్మగర్భోదయంబు=కమలములోని భాగమునకు ఉన్నతినిగలుగఁజేయునది—కమలములకు వికాసము కలుగఁజేయువాఁడు,ఇనభానుపగిదిన్=అయినట్టి సూర్యునివలె, పటిమన్=పటుత్వముతోఁ, దీపించు=ప్రకాశించునట్టి, చటులహృత్పద్మమ్మునందున్ = వికాసము నొందినమనఃకమలమునందు, పరమహంసవిహారచిత్ప్రాణవధార = వేదాంతవేత్తలువిహరించునట్టి చిత్ప్రాణవమార్గమగున, పదులనైదింటన్=పంచాశద్వర్ణాత్మకమై, శోభిల్లు=వెలుఁగునట్టి, బ్రహ్మబిలము = బ్రహ్మరంధ్రము, నీలతోయదమధ్యనీవారశూకవత్—నీల=నల్లనైన, తోయద=కంటి గ్రుడ్డుయొక్క, మధ్య=నడుమను, నీవారశూకవత్=నివ్వరిధాన్యపుము…నేసూక్ష్మమైనదై, పరిపూర్ణకాంతిచేన్ = నిండినయుచేత, ప్రబలియుండున్=అతిశయించియుండును, శంపాలతలభాతిన్=మెఱుపుతీఁగలవలె, చటులప్రకాశమై=అధికప్రకాశముకలదై, చంచరీకమురీతిన్ = తుమ్మెదలవలె, చెలఁగుచుండున్ = ప్రకాశించుచుండును, కరికుంభమధ్యస్థఘనమౌక్తికద్యుతుల్ = ఏనుఁగుకుంభములోపలనుండెడి దొడ్డవియయినముత్యాలకాంతులు, వెలయన్=

ప్రకాశింపఁగా, ప్రకాశమై=ప్రకాశముకలదై, అలరుచుం డుఁ=వికాసమునొందుచుండును. ఋతుశరత్కాలంబు=శరదృతువునందు, రూఢిగాఁ=ప్రశస్తముగా, వ్యాపించు=అంతటనుప్రసరించునట్టి, చంద్రచంద్రికలీలఁ=చందురుఁడువెన్నెలవలె, చెలఁగుచుండుఁ=వెలయుచుండును.

తా॥ కమలములనువికసింపఁజేయునట్టి సూర్యునివలె మిక్కుటమైనవెలుఁగుతో వికాసమునొందిన మనఃకమలమునందు వేదాంతవేత్తలకు విహారస్థానమగువ చిత్ప్రాణవమార్గమై యక్షరపరబ్రహ్మముతో వెలుఁగునట్టి బ్రహ్మరంధ్రముకంటెయాదలి నల్లగుడ్డుయొక్క-నడుమను నివ్వారిధాన్యపుముల్లువలెనే సూక్ష్మమైనదై పరిపూర్ణకాంతితో నొప్పుచుండును. మెఱుపుతీఁగ తళతళవెలుఁగునట్లు వెలుఁగుచు భ్రమరముంబోలె వర్తిల్లుచుండును, ఏనుఁగుకుంభమునందుఁబుట్టిన ముత్యాలపూసలకాంతులవంటి కాంతులతో తేజరిల్లుచుండును. శరత్కాలమునందుస్వచ్ఛమయిన యాకాశమునందునిండి వెలుఁగుచున్న పున్నమనాటి వెన్నెలవలె స్వచ్ఛముగావెలుగుచుండును అని తాత్పర్యం.

నీలతోయదము:— తోయము అనఁగా ఉదకము. తోయమునుధరించినది తోయదము. కంటిగ్రుడ్డునందు నీరున్నకారణమున తోయదమని చెప్పఁబడెను.

చంద్రిక:— బ్రహ్మరంధ్రము పున్నమనాటివెన్నెలవలె స్వచ్ఛముగానున్నది. అనఁగా ఆణవకార్మ్మిక మాయిక మాయేయ తిరోధానములను పంచమలములు లేక శుద్ధముగాను నిర్మ్మలముగాను నున్నదని తెలియవలయును.

బ్రహ్మబిలము:— ప్రత్యక్షముగఁగనఁబడెడి యీస్థూలదేహమందు మూలాధారమునుండి కపాలకుహరమువఱకువీణాదండమువలె నొక వెన్నెముకయుండును. దానిని బ్రహ్మదండియని చెప్పుదురు. ఆవెన్నెముకమధ్యను గొట్టమువలె సూక్ష్మరూపముగనుండు రంధ్రమును బ్రహ్మనాడియందురు. ఆనాడి ఇడాపింగళనాడులకు మధ్యనుండినదై 'సుషుమ్న' యనుపేరఁ బరగుచున్నది. ఈసుషుమ్నయే బ్రహ్మాత్మైక్య ప్రతిపాదకమైనది గనుక బ్రహ్మనాడి యని చెప్పఁబడును. ఈసుషుమ్న కంతర్గతముగా కుండలినీశక్తి గలదు. ఈవీణాదండమునకు వీణకుమెట్లువలెనే యొకటి

మీఁదనొకటిగా ముప్పదిమూఁడుప్రూసలుండును. అందు మొదటియేఁడిటినే మెడప్రూసలని కడమయిరువదియాఱింటిని వెన్నుప్రూసలనియుఁ జెప్పుదురు. ఈవెన్నెముకకే బ్రహ్మదండి మేరువు నను పేరులు. ఈప్రూసలనడుమ నాళముండును. అదియే సుషుమ్నానాళము. ఈనాళముగుండ సుషుమ్న అధోముఖముగ మూలాధారమునకువచ్చి మనస్సును విషయములకు పోవునట్లుచేసి తాను తిరిగి యూర్ధ్వముఖముగా వ్యాపించుచు వెన్నుప్రూసలను మెడప్రూసలను దాఁటి పెద్దనాళముతోఁ గలియును. ఈపెద్దనాళమునకే "బ్రహ్మబిలమనియు" బ్రహ్మరంధ్రమనియు పేరులు. ఈసుషుమ్న కడుకోమలమైనదియును బహుమృదువైనదియునుగావున నేయుపాయమును గలుగకుండ శిరస్సునందలికపాలకుహరమనెడిదట్టమయిన యెముకల పెట్టెలో నిమిడ్చఁబడి అతిజాగ్రత్తతోఁగాపాడవలసివచ్చెను. ఈసుషుమ్న యుండెడుస్థానము బ్రహ్మరంధ్రము. ఇదియే ప్రాణాధారము. ఈసుషుమ్న అతికోమలమును సుకుమారమునై యిడాపింగళలను నాడులతో మూలాధారమునుండి యూర్ధ్వముఖముగాఁ బోయి "కుండలీశక్తి" యను పేరితోఁ గపాలకుహరమునఁ

ప్రవేశించి యచటనుండి నాలుకకొనకుఁజేరి "సరస్వతి" యనుపేరిటఁ బ్రసిద్ధమగుచున్నది. ఈసుషుమ్న మూలాధారమునుండి సహస్రారముదనుక వ్యాపించుచు పశ్చిమాభిముఖమై భ్రూమధ్యమందు ఇడాపింగళానాడులతోఁగలిసియుండును. ఆస్థానమే త్రివేణీసంగమము, త్రికూటము, ఆజ్ఞాచక్రము అని చెప్పఁబడును. సుషుమ్న తెల్లనిరంగుగలదిగాన శుక్లనాడియని పరబ్రహ్మమునుగురించిన జ్ఞానమునకు సాధకముగావున బ్రహ్మనాడియనియును జెప్పఁబడును. ప్రయాగలో సరస్వతివలెనే సుషుమ్నయును గుప్తగామిని యని తలంచునది.

☞ చెవులు కన్నులు ముక్కు నాలుక వీనినుండి యేఁడునాడులు మేదస్సు (brain) నందు సుషుమ్నతోఁ గలియును. ఆస్థానమునే బ్రహ్మరంధ్రమనియు, బ్రహ్మబిలమనియు, సప్తపథయనియుం జెప్పుదురు. అచ్చటనే సహస్రారముండును. శ్రోత్ర! చక్షుర్జిహ్వా ఘ్రాణములనుండిపోవునాడులుకలియు స్థానము గనుక దీనినే చతుష్పథమనియు శృంగాటకమనియుం జెప్పుదురు. పరబ్రహ్మముయొక్క నివాసస్థానమగుటవలన బ్రహ్మబిలమనియుం జెప్పుదురు.

బ్రహ్మరంధ్రము.—భూపతనమైనతోడనే బిడ్డలకు నడినెత్తిన మృదువైనగుంట యొకటియుండును. ఆగుంటకు దిగువతట్టున నొకకమలముండును. దీనికే సహస్రారకమలమని పేరు. శిశువు గర్భములోనున్నప్పుడు యీకమలము వికసించియుండును. ఆకారణముననే గర్భములోని బిడ్డలకు నేడవమాసము మొదలు భూపతనమువఱకు జ్ఞానము మెండై భూపతనమయినతోడనే యజ్ఞానమనెడిమాయ యావరించి యీకమలము ముకుళించుకొనిపోవును. గర్భములోనున్నప్పుడు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములయందు ఆత్మవిస్తరించలేదు. కావున ఆయింద్రియములయొక్క విషయములును లేవు. బ్రహ్మబిలము అనఁగా బ్రహ్మరంధ్రము నుండియే జ్ఞాననేత్రముద్వారా శిశువు గర్భనరకమందుండి యును సమస్తమును దెలిసికొనును. నాభివద్దనుండివచ్చెడి తీఁగగుండ తల్లిభుజించిన పదార్థములయొక్క రసమును అనుభవించును. ఈబ్రహ్మరంధ్రముగుండనే ఆత్మస్థూలశరీరములో ప్రవేశించును.

భూపతనమైనది మొదలు బిడ్డలకు మాడునఁ జమురుపెట్టి పసుపురాచుట యాచారమని సర్వత్ర తెలిసినవిష

యమే. ఇట్లు దినదినమును జమురురాయరాయ బిడ్డలకు నడినెత్తిన నుండెడిగుంట పూడికనుపడకుండును. పండ్రెండు సంవత్సరములకు యెముకలన్నియు నతుకుకొని తల గట్టి పడును.

సహస్రారకమలముననే బ్రహ్మరంధ్రమనియు ఆ కమలముయొక్క మధ్యనుండెడి నాళముననే సుషుమ్నా నాళమనియుం బేరులు. సుషుమ్న మూలాధారమునుండి తిరిగివెళ్ళునపుడు తనతోడనుండెడు ఇడపింగళయును నిరు చేసియల నిరుప్రక్కల నిడికొని నూఱునాడులతో ననాహతమునకువచ్చి యానూఱునాడుల నక్కడవిడిచి యూర్ధ్వముఖవ్యాపినియై శిరస్సునకుం బోవును.

హృత్పద్మము:—ఇదియే సహస్రారకమలము. ఈకమలము కపాలకుహరమందుండును. దీనినిగూర్చి బ్రహ్మవిద్యయందు విశదముగ వ్రాయఁబడెను.

పరమహంస:—అనఁగా బ్రహ్మవేత్త. బ్రహ్మవేత్త, బ్రహ్మవిద్వరుఁడు, బ్రహ్మవిద్వరీయుఁడు, బ్రహ్మవిద్వరిష్ఠుఁడు అని బ్రహ్మవేత్తలు నాలుఁగువిధములు. ఈనలుగురికి ముక్తి

సమానమని తెలియునది. అందు బ్రహ్మవేత్త—కర్మ ఫల త్యాగియై నిత్య నైమిత్తికకర్మలను యథావిధిగ జరుపుచు యదృచ్ఛాలాభ సంతుష్టియును నిరహంకారమును సర్వ భూతదయాళుత్వమును గలిగి యాత్మారాముండును నాత్మ తృప్తుండునై కామక్రోధలోభ మోహ మద మాత్సర్యంబులనెడు అరిషడ్వర్గంబు లేక ప్రియాప్రియములు నిందాస్తుతులు మానావమానంబులు శత్రుమిత్రులనెడు భేదములు లేక సంచరించువాఁడును, గుణాతీతుండును, దర్పణమును రూపముంటనిరీతిని నాలుకను నేతిజిడ్డంటనిరీతిని కుమ్మర పురుగువలె అంటియంటక యుండువాఁడును బ్రహ్మవేత్తయని చెప్పఁబడును. అగ్నిచేఁ గాలినపత్రము పత్రమువలెనే గనుపడునట్లు అజ్ఞానదృష్టిచేత శరీరసహితముగాఁ గనుబడును. నిజముగాఁ జూచినచో అశరీరుఁడనియే చెప్పవలయును.

ఆతఁడే సుందర స్త్రీని సూకరముగఁ జూచును. బ్రహ్మవిద్వరుఁడు—కర్తలనువదలి సంప్రాప్తసుఖదుఃఖము లనుభవించుచు సమాధినిష్ఠాగరిష్ఠుండై యుండువాఁడు బ్రహ్మవిద్వరుఁడని చెప్పఁబడును. బ్రహ్మవిద్వరీయుఁడు—సర్వకాలములయందు సహజామనస్కరాజయోగ నిష్ఠాగరి

ష్ఠుండై బరులవలన మేలుకొలుపంబడి కించిదాహారంబుఁ గొనుచు నిద్రఁబోవువానివలె విశ్వమును మఱచియుండు వాఁడు. బ్రహ్మవిద్వరిష్ఠుఁడు.—బాహ్యాంతరములు మఱచి నిరంతర నిర్వికల్పసమాధినిష్ఠుండై ప్రకాశించువాఁడు.

2. సీ॥ పద్మకోశద్యుతి ప్రతికాశమైమించి
పావకస్థానంబు పైఁదనర్చి
ప్రాణానిలాపాన పరిపూర్ణసంచార
కుంభకస్థానత త్కుహరమందు
తాలుమూలాంతర ద్వాదశస్థానమౌ
పరనాళవీధులఁ బ్రబలఁగలిసి
లింగాంగసంధాన లీలానుకూలమౌ
హంసాక్షరద్వయం బాశ్రయించి
యుర్వివర్ణద్వయంబున కూర్ధ్వమైన
వర్ణభేదంబులును లేని వనితఁగనుచు
వనితఁగనుచూపులో స్వర్ణవర్ణమగుచు
బదులనై దింట శోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ పద్మకోశద్యుతిప్రతికాశమై=తామర మొగ్గ వెలుఁగునుబోలినదై, మించి=అతిశయించి, పావకస్థానంబుపైఁ

—అగ్నిపదముమీఁదఅనఁగా భ్రూమధ్యస్థానమునకు మీఁద, తనర్చి — ఒప్పినదై. ప్రాణానిలాపాన పరిపూర్ణసంచారకుంభకస్థాన తత్కుహరమందుఁ — ప్రాణానిల = ప్రాణవాయువుయొక్క. అపాన = అపానవాయువుయొక్క. పరిపూర్ణ=నిండిన—అనఁగా కొఱఁతలేని, సంచార=సంచారముగల, కుంభకస్థాన=కుంభకస్థానమనెడి, తత్కుహరమందుఁ = ఆకపాలకుహరమందలి దహరాకాశమనెడి బ్రహ్మరంధ్రమునందు, తాలుమూలాంతరద్వాదశస్థానమహాపరనాళవీథులఁ — తాలుమూల = దవుడలమొదళ్లయొక్క, అంతర=లోపలిదయిన, ద్వాదశస్థానమహా=సహస్రారకమలముయొక్క, పర=పరమునుదెలుపునట్టి, నాళవీథులఁ=రంధ్రములమార్గములందు, ప్రబలఁ = అతిశయిల్లఁగా. కలిసి=కూడి, లింగాంగసంధానలీలానుకూలమహా=జీ[illegible]పమైన వినోదవ్యాపారమునకు ననువైన హంసాక్షరద్వయంబుఁ=హకారము సకారము అనునట్టి యక్షరములనురెంటిని, ఆశ్రయించి = సేవించి—అనఁగా హంసస్వరూపమగు పరబ్రహ్మమును చక్కఁగవిచారణచేతను లక్ష్యానుసంధానముచేతను తెలిసికొని, ఉర్విఁ=భూ

మియందు, వర్ణద్వయంబునకుఁ=హకారసకారములనెడి రెండక్షరములకు, ఊర్ధ్వమైన=మీఁదిదయిన, వర్ణభేదంబులును=జాతిభేదములు, లేనివనితకుఁ=లేనిదయిన ముక్తికాంతను, కనుచుఁ=చూచుచు, వనితఁగనుచూపులోఁ=ఆ ముక్తికాంతనుజూచిన చూపునందు, స్వర్ణవర్ణ మగుచుఁ=స్వచ్ఛమగు బంగారమువలె మలినరహితమైనదై—అనఁగా ఆణవ కార్మిక మాయిక మాయేయ తిరోధానము లనెడు పంచమలములును లేనిదై, పదులనైదింటఁ=అయిదు పదులచేత, పంచాశద్వర్ణాత్మకమై, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లుఁ=వెలుగుచుండును.

తా॥ తామరమొగ్గవలె వెలయునట్టి యగ్నిపదమయిన భ్రూమధ్యస్థానముకుమీఁద ప్రాణాపానవాయువులు అడ్డములేక సంచరించునట్టి కుంభకస్థానమందు తాలుమూలములలోనుండి మూర్ధస్థానమువఱకు వ్యాపించినాడీరంధ్రములందుఁ జక్కఁగా గలిసికొని జీవేశ్వరైక్యలీలలకు సనునై ద్వ్యక్షరాత్మకమయిన పరబ్రహ్మమును తెలిసికొని, యాపరబ్రహ్మతోడి భేదము నెఱుఁగక కుంభకస్థానమునకు మీఁదై వర్తించునట్టి ముక్తికాంతను జూచుచు నాచూపు

నందు స్వచ్ఛమగు బంగారమువలెనే మలినరహితమైనదై పంచమలములు లేనిదై పంచాశద్వర్ణాత్మ కాక్షరపరబ్రహ్మముచేత బ్రహ్మబిలము ప్రకాశించుచుండునని తాత్పర్యము.

పావకస్థానము.—ఆజ్ఞాచక్రమందు హకారసకారములనెడు సూర్యచంద్రమండలముల మధ్యనుబిందువనెడు అగ్నిమండల ముండుటనుబట్టి భ్రూమధ్యమే పావకస్థానమని చెప్పఁబడెను.

ద్వాదశస్థానము:—ఆజ్ఞాచక్రమునకుమీఁద పండ్రెండంగుళములదూరమున సహస్రారచక్రముండుటచేత సహస్రారముద్వాదశస్థానమనియు ద్వాదశాంతమనియుచెప్పఁబడెను. ఆజ్ఞాచక్రమునకుఁబైన నొకయంగుళము వఱకు శక్తియని దానిపైన మూఁడంగుళముల వఱకు వ్యాపినియని అవలనాలుఁగంగుళములదాఁక సమనయని అమీఁద నాలుఁగంగుళముల వఱకు ఉన్మనియని సుషుమ్నకుఁ పేరులు.

కుహరము.—ఆత్మగుహ; దహరాకాశము.

లింగాంగసంధానం.—హాకారబిందు సకారములే హంస. హాకారము శివబీజము, సకారము శక్తిబీజమును, ఈ రెంటిమధ్యను శివశక్తులకు ఐక్యస్థానమై బిందురూపమగు బుద్ధితత్వము ప్రకాశించుచుండును. హాకారమే శుక్లము సకారమే రక్తము. ఈరెంటియొక్క సంయోగమే బిందువు. హాకారమే సూర్యనాడి లేక పింగళ యని చెప్పఁబడి కుడిముక్కున వాయువును బీల్చును. సకారమే చంద్రనాడి లేక యిడయని చెప్పఁబడి ఎడమముక్కున వాయువును బీల్చును, మధ్యనుండెడి బిందువు తేజోనాడియని లేక సుషుమ్నయని చెప్పఁబడును. సకారము శక్తిబీజముకనుక బుద్ధి సకారమువైపున తిరిగినప్పుడు ప్రపంచవిషయ జ్ఞానమును, హాకారమువైపున తిరిగినప్పుడు నిర్విషయజ్ఞానమును కలుగును. ఈమూఁడే నాదబిందుకళలు. ఈహంస ప్రకృతిమయమైన ప్రపంచజ్ఞానమును శివమయమైన పరబ్రహ్మజ్ఞానమును అనెడు రెండు ఱెక్కలతో చిద్బిందురూపమున సకలప్రాణులయొక్క సహస్రారకమలములయందు సంచరించుచుండును.

హంసవిషయము బ్రహ్మవిద్యయందు విశదముగ వ్రాయఁబడెను.

<u>కుంభకస్థానము:</u>— పూరించుట = ప్రాణవాయువును మూలాధారమునుండి బ్రహ్మరంధ్రపర్యంతము సుషుమ్నానాళద్వారముగ నుత్థాపనముచేయుట:— దీని నేకుండలిని పైకళించుటయనియుఁ జెప్పుదురు. రేచించుట = బ్రహ్మరంధ్రపర్యంతము పూరించినవాయువును మఱలసుషుమ్నానాళద్వారముగ మూలాధారమునకుఁ జేర్చుట. కుంభించుట = పూరించినవాయువును కొన్నినిముషములు రెండుముక్కులుమూసి రేచించకుండ బ్రహ్మరంధ్రమందు అనఁగా కపాలకుహరమందు నిలుపుట. ఈ ప్రకారము కుంభకమునకు స్థానము గనుక కపాలకుహరమే కుంభకస్థానమని తెలియునది.

3. సీ॥ ప్రణవకుండలిశిరోన్మనిమండలంబున
మండలత్రయమును మాటుపఱచి
మండలత్రయమున మాటుపడున్నట్టి
ఓంమాత్రత్రయం బనువుదెలిసి

ఓమాక్షరత్రయం బనువు దెలిసినచోట
నంగలింగజ్ఞాన సంగమెఱిఁగి
యంగలింగజ్ఞాన సంగస్థలంబున
నలబిందుపంచకం బైక్యపఱిచి
పరచిదానందషట్కోశ పద్మమందు
మందిరాంతరచిత్కళా మండలమున
కంజజానందమణితేజ కందమునను
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ ప్రణవకుండలి శిరోన్ననిమండలంబునన్ = ప్రణవరూపమైన కుండలియొక్క అగ్రభాగమునందలి ఉన్నతస్థానమునందు అనఁగా సుషుమ్నయొక్క అగ్రభాగమునందు, మండలత్రయమున్ = చంద్రసూర్యాగ్ని మండలముల మూఁడింటిని, మూటఁపఱిచి=మూటుపడునట్లుచేసి— కప్పివేసి, మండలత్రయమునన్ = ఆమూఁడుమండలముల యందును, మాటుపడి=మఱుఁగుపడి, ఉన్నట్టి= ఉన్నటువంటి, ఓమాక్షరత్రయమ్ = అకార ఉకార మకారములు మూఁడింటిని, అనువు దెలిసి = చక్కఁగాఁ దెలిసికొని, ఓమాక్షరత్రయంబనువు దెలిసినచోటన్ = అకార ఉకార

మకారములనెడి మూఁడక్షరముల లక్ష్యార్థ భావార్థ అనుభవార్థములను జక్కఁగాఁ దెలిసికొనినస్థలమందు, అంగలింగజ్ఞాన సంగమెుకఁగిశైవేశ్వరైక్యానుసంధానమును తెలిసికొని, అంగలింగజ్ఞానసంగస్థలంబునన్ = ప్రకృతిపురుషులకునైక్యము పొసఁగినచోట, అలబింముపంచకంబు=జ్ఞాతమనోబుద్ధి చిత్తాహంకారంబులను, ఐక్యపఱిచి= లయింపఁజేసి, పరచిదానందషట్కోశపద్మమందున్ =సర్వోత్కృష్టమయిన జ్ఞానానందషట్కోశకమలమునందు, (షట్కోశములు — అన్నమయకోశము, ప్రాణమయకోశము, మనోమయకోశము, విజ్ఞానమయకోశము, ఆనందమయకోశము, హిరణ్మయకోశము.) అనఁగా ఆఱుకోశములతోఁ గూడిన హృదయకమలమునందు, మందిరాంతర చిత్కళామండలమునన్ =దేహమనెడి యింటిలోపల చిత్కళామండలమునందు— అనఁగా దహరాకాశమందు, కంజజానందమణితేజకందమునన్ = బ్రహ్మానందమనెడిరత్న తేజమునకు మూలస్థానమునందు— బ్రహ్మానందముకలిగెడిచోట, పదులనైదింటన్ =పంచాశద్వర్ణాత్మకత్వముచేత, బ్రహ్మబిలమున్= బ్రహ్మరంధ్రము, శోభిల్లున్ =ప్రకాశించును.

తా॥ ప్రణవస్వరూపమైన కుండలియొక్క శిరోభాగ మగు ఉన్మనిస్థానమునందు అనఁగా సుషుమ్నయొక్క అగ్రమునందు చంద్రసూర్యాగ్నిమండలముల మూఁడింటిని లీనముచేసి వానిచేఁ గప్పఁబడియున్న అకారఉకార మకారాత్మకమయిన ప్రణవమును చక్కఁగాఁ దెలిసికొని ఆప్రణవముయొక్క లక్ష్యార్థభావార్థ అనుభవార్థముల ను జక్కఁగాఁ దెలిసికొనిన స్థలమందే జీవపరమాత్మైక్య జ్ఞానమునుబడసి జ్ఞాతమనోబుద్ధి చిత్తాహంకారంబులనెడి బిందుపంచకమును లయింపఁజేసి పరమై చిత్తై యానంద మై యొప్పునట్టి అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయ హిరణ్మయకోశంబులనెడి యా అఱుకోశములతోఁ గూడిన దేహరూపమయిన యింటిలోని చిత్కాశాసమూహమైనదియు బ్రహ్మానందమనెడి రత్న ముయొక్క వెలుఁగునకు మూలస్థానమయి యొప్పునట్టి బ్రహ్మస్థానమందు పంచాశద్వర్ణాత్మకత్వముచేత బ్రహ్మరంధ్రము వెలుఁగొందునని తాత్పర్యము.

☞ షట్కోశములు:— అన్నమయకోశము=అన్నమువలనఁబుట్టి అన్నమువలననేవృద్ధిఁబొంది శుక్లశోణితములవలనఁగలిగిన ఉండుట పుట్టుట పెరుగుట మాఱుట చిక్కుట నశించుట యనునాఱుభావవికారములు గలదై స్తంభమువలె స్థూలమై ప్రత్యక్షముగ కరచరణాద్యవయవములతోను త్వక్చర్మమాంస రుధిర మేదోస్థి మజ్జలనెడు సప్తధాతువులతోను గూడినదై సమస్తప్రాణికోటికి కనుబడెడి స్థూలశరీరమే అన్నమయకోశము. ప్రాణమయకోశము= సమానవ్యానోదాన ప్రాణఅపానంబు లనెడుపంచప్రాణంబులు వాక్పాణిపాదపాయూపస్థలనెడు కర్మేంద్రియంబులు నాగకూర్మకృకరదేవదత్త ధనుంజయులనెడు ఉపవాయువులనుగూడి ప్రాణమయకోశమనంబడు. మనోమయకోశము=మనస్సు, శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణేంద్రియములైదును జేరి మనోమయకోశమగును. మఱియు హంసస్వరూపంబగు ప్రాణవాయువునందు మనసునిల్వగాను మనోమయకోశమగును. విజ్ఞానమయకోశము = ఆమనస్సుచేత జ్ఞానమెఱిఁగి ధ్యానమననాది వృత్తికలిగినప్పుడే విజ్ఞానమయకోశము. బుద్ధియును శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా

ఘ్రాణంబులనెడు జ్ఞానేంద్రియంబులైదునుగూడి విజ్ఞానమయకోశము. ఆనందమయకోశము=అజ్ఞానమందు పరమానందమునుపొందినాను అనెడిదియె ఆనందమయకోశము. మలినసత్వరజస్తమోగుణాత్మకమైన యవిద్యయే ఆనందమయకోశము. ప్రియ మోద ప్రమోదము అనెడు వృత్తులతోఁగూడిన యజ్ఞానమే ప్రధానముగాఁగల యంతఃకరణమే ఆనందమయకోశము. హిరణ్మయకోశము=ఈపైనఁజెప్పఁబడిన పంచకోశములకుపైగా హిరణ్మయకోశముండును. ఆకోశముయొక్క నాశనమప్పుడు నామరూపక్రియారహితమును ఆవరణరహితమును అగు అచలపరిపూర్ణమే నిలిచియుండును.

ఉన్మని:—ఆజ్ఞాచక్రమునకుఁబైన నొకయంగుళమువఱకు శక్తియని దానిపైన మూఁడంగుళములవఱకు వ్యాపినియని ఆవల నాలుగంగుళములదాఁక సమనయని ఆమీఁద నాలుగంగుళములవఱకు ఉన్మనియనియు సుషుమ్నకుఁ బేరులు. కావున సుషుమ్నయొక్క అగ్రభాగమునకే ఉన్మనియని చెప్పెదరు. కపాలకుహరమందలి పైభాగమని తెలియునది.

☞ ఔమాత్రత్రయము=అ+ఉ+మ్=ఓం=ప్రణవము. ప్రణవము అక్షరత్రయంబై నాదబిందుకళాత్మకంబై సృష్టిస్థితిలయకారణభూతంబై యుండు. అకారము నాదము స్థూలదేహము; ఉకారము బిందువు సూక్ష్మదేహము; మకారము కళ కారణదేహము; ఓంకారము అర్ధమాత్రక మహాకారణదేహము; ప్రణవము అవాఙ్మనసగోచరము. ఈవిషయము బ్రహ్మవిద్యయందు తేటతెల్లముగ వ్రాయఁబడెను.

4. సీ॥ కదలకయాధార కమలంబులోనున్న
భుజగకన్యకలేపి పొడలఁదీర్చి
సమమైనమలకలఁ జక్కఁగాసవరించి
షణ్మండలంబుల సంధిఁబటిచి
పరిచితషట్చక్ర పద్మాంతములయందుఁ
బరిపూర్ణబిందువుల్ పరఁగనుంచి
ప్రాణవాయుసాన పటుకళాసంపూర్ణ
ఘంటనినాదంబు కలియఁదెలిసి
తెలివి ధ్రువమండలంబునఁ దేటపడఁగ
పడగలాతింటఁబవనంబు ప్రణవనాద

సాదపరిపూర్ణచిత్కళా నందమగుచుఁ
బమల నైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ కదలక=చలింపక, ఆధారకమలంబుఁ=మూలాధార చక్రమునందు, ఉన్న భుజగకన్యకఁ=ఉండునట్టి నాగకన్యకను— అనఁగా సుషుమ్నను, లేపి = ఊర్ధ్వము నకువ్యాపింపజేసి, పొదలఁ=వర్ధిల్లునట్లు, తీర్చి=తీరుమా నించిసరిగా నుంచి—అనఁగా సుషుమ్ననునిదుర లేపి కుండలినిబెకళించియనిభావము, సమము=ఎచ్చుతక్కువలు లేనిది, ఐనవంకలఁ=అయినట్టివంకరలు—అనఁగా దేహముయొక్క వంకరలు, చక్కఁగాఁ=బాగుగా, సవరించి=దిద్ది, షణ్మండలంబులఁ = మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులనెడియాఱుచక్రములుండుతావులను, సంధిఁబఱిచి = సరిపెట్టి—అనఁగా శరీరము వంకర లేకుండ నిలిపి నిక్కి కూర్చొని, పరిచితపట్చక్రపద్మాంతములయందుఁ = అట్లుసరిచేసిన పద్మాకారములయిన మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను నాఱుచక్రములందు, పరిపూర్ణబిందువుల్=కొఱఁతలేని నీటిబొట్లవలె స్వచ్ఛమయిన

మనస్సును, పరగఁ=అన్నిటను వ్యాపించునట్లుగా, ఉంచి = నిలిపి, ప్రాణవాయుస్థానపటు కళాసంపూర్ణఘంటానినాదంబుఁ — ప్రాణవాయుస్థాన = ప్రాణవాయువుయొక్క, పటుకళా = విశేషకళచేతను, సంపూర్ణ = నిండినటువంటి ఘంటానినాదంబుఁ = యోగఘంటానాదమును, కలియఁ = కలిసికొనఁగా, తెలిసి = తెలివినొంది— అనఁగా యోగఘంటానాదమునువిని, తెలివి = జ్ఞాత— అనఁగా శుద్ధమనస్సు, ధ్రువమండలంబునఁ = త్రికూటస్థానమునందు— అనఁగా దహరాకాశమందు, తేటపడఁగ=స్పష్టముగాఁ దెలియునటుల, పడగలాఱింటఁ = ఆఱురంధ్రముల యందును— అనఁగా నేత్ర శ్రోత్ర ఘ్రాణరంధ్రము లాఱింటియందును, పవనంబు = వాయువుతో, ప్రణవనాద = ప్రణవనాదమునుగూర్చి, నాదపరిపూర్ణ చిత్కళానందము = నాదము బిందువు కళలవలన కలిగిన ఆనందము, అగుచుఁ = కలదియగుచు పదుల నైదింటఁ = అయిదుపదులతో అనఁగా పంచాశద్వర్ణరూపమయిన పరబ్రహ్మముతో, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లుఁ = ప్రకాశించును.

తా॥ మూలాధారకమలమునందు కదలకయున్న కుండలినీశక్తిని నిదురలేపి మీఁదికి వ్యాపించి వర్ధిల్లునట్లుచేసి దేహమును వంకరలులేక సరిగానుండునట్లు నిక్కచక్కఁగా కూర్చొని మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను చక్రముల నెలవులు చక్కఁబఱచి యభ్యాసముచేయఁబడిన మనస్సును ఆచక్రములాఱింటను వ్యాపించునట్లునిలిపి ప్రాణవాయువుయొక్క నిండుకొన్ని కళలతో యోగ ఘంటానాదమును గూర్చి దానివలని తెలివిని అనఁగా చిత్ప్రకాశమును పొంది ఆచిత్ప్రకాశము త్రికూటస్థానమునందు స్పష్టముగాఁ దేటపడునట్లు నేత్ర శ్రోత్ర ఘ్రాణరంధ్ర ములాఱింటియందును బ్రణవనాదమును గూర్చి నాదబిందుకళలవలస కలిగిన యానందము కలదియగుచు పంచాశద్వర్ణాత్మక పరబ్రహ్మముతోడఁ గూడి బ్రహ్మరంధ్రము వెలుఁగుచుండును అని తాత్పర్యము.

[illegible] భుజగకన్యక=నాగకన్యక, సుషుమ్న సర్పాకారముగానున్నందున వెన్నుపామని చెప్పుదురు.

షట్చక్రములు:—వీణెకుతంతులవలె నీవీణాదండమునకు గుదస్థానమునుండి కపాలమువఱకు నొకటిమీఁద నొకటిగా మూలాధారము స్వాధిష్ఠానము మణిపూరకము అనాహతము విశుద్ధము ఆజ్ఞేయము సహస్రారము ననెడు సప్తచక్రంబులుగలవు. అందు మొదటియాఱును షట్కమలములని యెన్నఁబడును. సుషుమ్నానాడి ఈయాఱుకమలములగుండ సంచరించును గనుక నీయాఱుకమలములకును సుషుమ్నానాళమందలినాడులతో సంబంధము గలదు. అనుభవమున నీవిషయము యోగులకుఁ జక్కఁగాఁ దెలియును. మూలాధారాదికమలములు కుండలినీశక్తిని నిదురలేపి పెకళించి చూచినయెడల అనుభవమునకు గోచరమగును. మూలాధారచక్రముయొక్క అగ్రకోణమందు అనఁగా మధ్యను కుండలినీశక్తి యుండును. మూలాధారమునకు అధోకుండలియనియు భ్రూమధ్యమునకు ఊర్ధ్వకుండలియనియు చెప్పుదురు. విషయలోలురయియుండు జనులందరికి మూలాధారమందు కుండలినీశక్తియొక్క తలయు భ్రూమధ్యమందుఁ దోఁకయు నుండును. మనస్సు అధోముఖవ్యాప్తమై యుండును. విజ్ఞానము

గలవారికి భ్రూమధ్యమందు కుండలినీశక్తియొక్క తల యు మూలాధారమందు దోఁకయు నుండును. ఈకుండలి నే సర్పాకారమనియు నాగకన్యకయనియుఁ జెప్పుదురు.

1. మూలాధారము:— స్థూలశరీరంబునందు గుదస్థానముకంటె రెండంగుళంబుల మీఁదను లింగస్థానమున కంటె రెండంగుళంబుల క్రిందను అగ్రకోణము అధోముఖ ముగాఁగల మూఁడుకోణంబులతో శరీరమునకు మధ్యను మూలాధారచక్రమున్నది. అందు నాలుఁగుదళములుగల కమలముండును. వ శ ష స అనెడు నాలుగునుబీజములు. ఈకమలమున కధిపతియగు గణపతికి అజపాగాయత్రీ మంత్రజపమున 600 హంసలు సమర్పింపఁబడును. ఇదిపృధివికి స్థానముగాన దీనికిని ముక్కునకును సంబంధము. ఇదిమల విసర్జనకుఁ గారణము.

2. స్వాధిష్ఠానము:— మూత్రద్వారమందు ఆఱుదళ ములుగల కమలముండును. బ భ మ య ర ల అనెడునా ఱునుబీజములు. ఈకమలమున కధిపతియగు సరస్వతితోఁ గూడియుండు బ్రహ్మకు అజపాగాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడును. ఇది జలమునకు స్థాన

ముగాన దీనికిని నాలుకకును సంబంధము. ఇది మూత్ర విసర్జనకు శుక్లశోణితముల విసర్జనకును గారణము.

3. మణిపూరకము:—నాభియందు బదిదళములుగల కమలముండును. డ ఢ ణ త థ ద ధ న ప ఫ అనెడుపది యును బీజములు. ఈకమలమున కధిపతియగు లక్ష్మితోఁ గూడియుండు విష్ణునకు అజపాగాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడును. ఇది అగ్నికిస్థానము గాన దీనిక్షిని గన్నులకును సంబంధము. ఇందలి యగ్ని భుజించినసమస్తపదార్థములను జీర్ణముచేయును. ఇదియె చిత్తమునకు స్థానము.

4. అనాహతము:—వక్షస్థలమందు ఱొమ్ముకకును పీణాదండమునకును మధ్యనుండెడిహృత్పద్మము. ఇది పం డ్రెండుదళములుగలకమలము. క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ అనెడుపండ్రెండునుబీజములు. ఈకమలమున కధి పతియగు పార్వతితోఁ గూడియుండు రుద్రునకు అజపా గాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడు ను. ఇది వాయువునకుస్థానముగాన దీనికిని త్వగింద్రియము నకును సంబంధము. ఇదియె ప్రాణవాయుసంచారము

నకును అహంకారమునకును స్థానము. ఈచక్రమందుఁ గొట్టఁబడకయే దశవిధప్రణవనాదములు మ్రోగుచుండును గనుక అనాహతచక్రమని చెప్పఁబడుచున్నది. ఈనాదానుభవము యోగాభ్యాసముగలవారికే తెలియును. నాదమనఁగా మూలాధారమునుండి హృదయమునఁ బుట్టిన సంగీతధ్వని. కుండలీయోగముచేత నాదబ్రహ్మమును లేపి యానందమును జెందవలయును.

5. విశుద్ధము:— కంఠస్థానమందుఁ బదియాఱుదళములుగల కమలముండును అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః అనెడిపదునాఱును బీజములు. ఈకమలమున కధిపతియగు నీశ్వరునకు నజపాగాయత్రీమంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఇది యాకాశాంశము గానఁ జెవులతో సంబంధము కలిగియుండును. ఇదియె మనస్సునకు స్థానము. సమస్తభూతములయందుండెడి యాత్మస్వరూపమే కృష్ణుఁడనియు నాకృష్ణుఁడు సహస్రారకమలమందుండుననియు విశుద్ధచక్రంబునందలి పదియాఱుదళంబులను వీక్షించుచుండుననియు నీపదియాఱుదళంబులే పదియాఱువేల గోపికలనియు నీవిధంబువలననే

కృష్ణుఁడు గోపికలతోఁ బొందెననియు నాకృష్ణుఁడస్ఖలిత బ్రహ్మచారియనియు సదోపవాసియనియుఁ జెప్పుదురు.

6. ఆజ్ఞాచక్రము.— భ్రూమధ్య మందు రెండుదళములు గల కమలముండును. హం క్షం యనునవిబీజములు. ఈ కమలమున కధిపతియగు సదాశివునకు నజపాగాయత్రీ మంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఇది బుద్ధికి స్థానము. మనస్సునకుఁ గంఠము స్థానమైనను సకలేంద్రియవ్యాపారములఁ జేయుటయందు ఆజ్ఞాచక్రమునకు వచ్చును గనుక మనసునకు విషయములగు సంకల్ప వికల్పములే యీచక్రమునకు దళములని చెప్పఁబడెను. మొదటి యైదుచక్రములయందు హఠయోగులు క్రమక్రమముగ మనసునిలిపి వాయునిరోధముఁజేసి అభ్యసించెదరు. రాజయోగులు ఆజ్ఞాసహస్రార చక్రములయందే అభ్యాసముచేసెదరు. ఇదియే ముక్తికాంతకు స్థానము. ఇచ్చటి ముక్తికాంత లేక జ్ఞానకాంతతో సంయోగమే జీవన్ముక్తి. ఇదియే జీవేశ్వరైక్యము. దీనినే త్రినేత్రమనియుఁ జెప్పుదురు.

☞ ఈషట్చక్రములయందలి యేబదిబీజములతో సహస్రారమునకు సంబంధముండుటనుబట్టి బ్రహ్మాబిలము పదులనైదింట శోభిల్లునని తెలియవలయును.

సహస్రారము:— ఈకమల మాజ్ఞాచక్రమునకుమీఁదుగఁ గపాలకుహరమందుండును. ఈకమలమున కెనిమిది దళములుగలవు. ఒక్కొక్కదళమునందు 125 రేకులు. అట్లుకమలమునకు 1000 రేకులుకలిగియుండును. ఈచక్రాధిపతియగు పరమాత్మకు అజపాగాయత్రీమంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఎనిమిదిదళములుకలిగియుండుటచేత నష్టదళపద్మమనియు 1000 రేకులుగలిగియుండుటచేత సహస్రారమనియుఁ జెప్పఁబడును.

Note:— ఈయెనిమిది దళములందు ఎనిమిదివృత్తులు కలవు. ఆవృత్తులనుబట్టియే యెనిమిదిదళములని చెప్పఁబడును.

సహస్రారకమలమునుగూర్చి విశదముగ బ్రహ్మవిద్యయందు వ్రాయఁబడెను.

5. సీ॥ కరతలంబుననున్న ఘనమిష్టలింగంబు
నయనస్థలంబున ననువుపఱచి

నయనస్థలంబున నలరుసత్ప్రాణంబు
హృదయస్థలంబునఁ గుదురుపఱిచి
హృదయస్థలంబునఁ బొదలుసద్భావంబు
మంత్రస్థలంబున మరులుకొలిపి
మంత్రస్థలంబున మరులొందుచిద్బిందు
కూటత్రయంబునఁ బాటుపఱిచి
పాటుకూటత్రయంబునఁ బ్రణవతేజ
తేజస్తేజోలయవ్యాప్తి తేజమర్థ
మర్థమర్థాదిమర్థమై మర్థమగుచుఁ
బదులన్నైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ కరతలంబునన్ = అఱచేతియందు, ఉన్న ఘనము = ఉండునట్టి గొడ్డదయిన, ఇష్టలింగంబు = మాయను,—అనఁగా దనయఱచేతనుండునట్టి పదార్థమువలెఁ గన్నులయెదుటఁ గనఁబడుచుండియుఁ గానరానిదయిన ప్రకృతిని అనఁగా మనస్సును, నయనస్థలంబునన్ = దృక్స్థానమునందు, అనువుపఱిచి = పొందుపఱిచి అనఁగా పొందించి, నయనస్థలంబునన్ = కంటితావునందు అనఁగా చూపునందు, అలరు = ఒప్పుచున్నట్టి, సత్ప్రాణంబున్ = ప్రాణవాయువును,

హృదయస్థలంబునన్=హృదయాకాశమందు, కుదురుపఱి
చి=చలింపకుండునట్లునిలిపి, హృదయస్థలంబునన్=హృద
యాకాశస్థానమునందు — చిదాకాశమునందు, పొదలు=
వర్ధిల్లుచున్న, సద్భావంబున్ = మంచి యభిప్రాయమును
అనఁగా బ్రహ్మజ్ఞానమును, మంత్రస్థలంబునన్ = మననస్థా
నమునందు, మరులుకొలిపి=అలవాటుపఱిచి, మంత్రస్థలం
బునన్ =మననమునకుఁజోటయిన యారహస్యస్థానమునం
దు, మరులొందుచిక్కిందున్=అలవాటుపడిన చిదాకాశ
మును, కూటత్రయంబునన్ = త్రికూటస్థానమునందు, పాటు
పఱిచి=పొందుపడునటుజేసి, పాటుకూటత్రయంబునన్ =
అట్లు చిదాకాశమువలనఁ బొందుపడిన త్రికూటస్థానమునం
దు,ప్రణవతేజ=ప్రణవరూపమయిన పరబ్రహ్మముయొక్క
తేజ= తేజస్సుతోఁ, తేజోలయవ్యాప్తిన్ = ఇతర తేజములు
లయించునట్టివ్యాపనముయొక్క, తేజ = వెలుఁగువైన,
మర్మమర్మ= మిక్కిలిరహస్యమైన,మర్మాదిమర్మము=రహ
స్యములకెల్ల మొదటిరహస్యము, అగుచున్ = అవుచును,
పదులనైదింటన్ = పంచాశద్వర్ణాత్మకత్వముచేత, బ్రహ్మ
బిలము = బ్రహ్మరంధ్రము, శోభిల్లున్ = ప్రకాశించును.

తా॥ దృశ్యపదార్థములవలనఁ బ్రత్యక్షముగాఁదోఁచుచుండియుఁగన్నులకుఁ గానరానిదైన ప్రకృతిని దృక్కునందుఁగూర్చి యట్లు ప్రకృతినిగనుఁగొన్నదృక్కునందాఁ జేసి ప్రాణవాయువును హృదయాకాశమునందుఁ జేర్చి హృదయమునందు వర్థిల్లుచున్న బ్రహ్మజ్ఞానమును మననమునసఁబాటుపఱిచి మననమువలననలవాటుపడిన చిత్తును త్రికూటమునందుఁ బొందించి యందుబొందిన ప్రణవతేజముఖున్న పరబ్రహ్మతేజమునం దితర తేజములనన్నిటిని లయింపఁజేసి యట్టిసర్వతేజోలయస్థానమైన యేకాంతస్థానమునకు ముఖ్యస్థానమగుచుఁ బాహ్యాకాశద్వారాత్మకత్వముచేత బ్రహ్మరంధ్రము శోభిల్లుచుండునని తాత్పర్యము.

6. సీ॥ ఆధారమధ్యస్థ మాష్టేయకర్ణికా
నిటలభ్రూమధ్యాబ్ధి నీరజముల
ప్రథమసమోపేత పంచమార్ణవయుక్త
శక్తినాధారసంయుక్తమగుచు
రవిబ్రహ్మబీజముల్ రంజిల్లికవగూడి
కూటాక్షరస్థాన కోటరమున

నాదిస్వరూపేత జీవాదిసంయుక్త
భువనైకకర్ణికా బుద్బుదమున
దమనషడ్వర్గపదతప్త తపనకుంభ
కుంభకాధారసంధాన కువలయమున
యమునగంగలు కవగూడి యేకమగుచు
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము ఆధారమధ్యస్థము=మూలాధారముయొక్క మధ్యయందున్నదై అనఁగా మూలాధారమువఱకును వ్యాపించినదై, ఆజ్ఞేయకర్ణికాటల భ్రూమధ్యాబ్ధినీరజములన్ =ఆజ్ఞాచక్రమనియెడు కర్ణికఁ గలవియును ఫాలభాగమునకును కనుబొమలనడిమి ప్రదేశమునకును మధ్యయందుండునట్టి జ్ఞానసముద్రమునందలి పద్మములయందు అనఁగా భ్రూమధ్యమునందలి రెండుదళములుగల యాజ్ఞాచక్రమనియెడు పద్మమునందు, ప్రభాస సమోపేతపంచవర్ణవయుక్తశక్తిన్=మొదటినుంచిసమముగాఁ జేరియున్న పైనసముద్రములతోఁ గూడియున్న సామర్థ్యముచేత అనఁగా ఎఱుపు తెలుపు నలుపు సు లము యింద్రనీలము అను పంచరంగులయొక్క సామర్థ్య

ము చేత ఆధారసంయుక్తము= మూలాధారచక్రముతోఁ గూడినది, అగుచుఁ=ఆయినదగుచు, రవి బ్రహ్మబీజముల్=సూర్యునియొక్కయును బ్రహ్మయొక్కయును బీజముల చేత (అనఁగా హకార సకారములతో) రంజిల్లి=ప్రకాశించి, కూటాక్షరస్థానకోటరమునఁ=నశింపని దహరాకాశగుహాయందు, కనగూడి=జంటఁగాఁజేరి, ఆదిస్వరూపేత శ్రీనాదిసంయుక్తభువనైక కర్ణికాబుద్బుదమునఁ= తోలుతటిరూపముతోఁ గూడియున్న జీవజంతువులతోఁ గూడినదియును నీటిబుగ్గ వంటిదియును ఐయిన లోకమనియెడు కర్ణికయందు, దమనషడ్వర్గ పదత్రితపనకుంభకుంభకాధారసంధాన కువలయమునఁ=శమ దమ ఉపరతి తితిక్షు శ్రద్ధ సమాధానములను నాలుస్థానముల చేతను దపింపఁజేయఁబడినదియును శాతకుంభమువంటిదియును కుంభకాధారములను జేర్చఁదగినస్థానమగు పృథివియందు, యమునగంగలు=ఇడాపింగళలు, కవగూడి=జంటగాఁజేరి, ఏకమ్=ఒక్కటిగా, అగుచుఁ=అయినదిగుచు, పదులనైదింటఁ=పంచాశద్వర్ణముల చేత, శోభిల్లుఁ= ప్రకాశించును.

తా॥ బ్రహ్మరంధ్రము మూలాధారమువఱకును వ్యాపించినదై ఆజ్ఞాచక్రమనియెడు కర్ణికగలవియును ఫాలభాగమునకును కనుబొమలనడిమిప్రదేశమునకును మధ్యయందుండునట్టిజ్ఞానసముద్రమునందలి పద్మమునందు సమముగాఁజేరియున్న పంచరంగులయొక్క సామర్థ్యముచేత మూలాధారచక్రముతోఁ గూడినదగుచు, హకార సకారములతో ప్రకాశించి నశింపని దహరాకాశగుహయందు జంటగాఁజేరి తొలుతటిరూపముతోఁ గూడియున్న జీవజంతువులతోఁ గూడినదియును నెటిబుగ్గవంటిదియును అయిన లోకమనియెడు కర్ణికయందు శమ దమ ఉపరతి తితీక్ష శ్రద్ధ సమాధానములను నాటింటియొక్క సంపత్తి గలిగి శాతకుంభమువంటిదియును కుంభకాధారములను జేర్చఁదగినస్థానమందు యిడాపింగళలు జంటగాఁజేరియేకమగుచు పంచాశద్వర్ణములచేత ప్రకాశించును అని తా॥

7\. సీ॥ సకలమాత్రాధార సహజస్వరూపమౌ
బిందువృకుండలై బెరసియుండు
సకలనిష్కళరూప శాంభవీబింబమౌ
బిందువృకుండలై బెరసియుండు

• సకలకోశములోని సహజమహాంసాంతమహా
బిందువుకుండలై బెరసియుండు
సకలజీవాధార సంధానకందమహా
బిందువుకుండలై బెరసియుండు
బెరసిబిందూర్ధ్వకర్ణికా భేద్యగతుల
గతులగోరత్నవర్ణంబు కంబుజాల
జాలసూర్యమరీచిస్థ జాతమగుచు
షఢులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ సకలమంత్రాధారసహజస్వరూపమహా = సమస్తమైనమంత్రములకును ఆధారమే సహజస్వరూపముగాఁగల, బిందువు=పరిపూర్ణము, కుండలై =సుషుమ్నమై, బెరసి=ప్రకాశించి, ఉండుఁ= ఉండును, సకలనిష్కళరూపశాంభవీబింబమహా=సమస్తమందును నిష్కళరూపముగల మూలప్రకృతియొక్క యాకారమగు, బిందువు= పరిపూర్ణము:—కళలతోఁగూడినప్పుడు మూలప్రకృతియనియు, కళారహితమప్పుడు పరిపూర్ణమనియుఁ బర బ్రహ్మమనియుఁ దెలియునది. కుండలై =సుషుమ్నమై, బెరసియుండుఁ= ప్రకాశించియుండును. సకలకోశములోని సహజమహాంసాం

తమా అన్నిదేహములయందు సహజమగు హంసస్వరూ
పముయొక్క అగ్రమగు, బిందువు=పరిపూర్ణము, కుండలై
=సుషుమ్నయై, బెరసియుండున్ = ప్రకాశించియుండును,
సకలజీవాధారసంధానకందమా బ్ర సమస్తమైనజీవులకు ఆ
ధారమునుకలిగించుటకు సంపాదించినదియగు, బిందువు=పరి
పూర్ణము, కుండలై=సుషుమ్నయై, బెరసియుండున్ = ప్రకా
శించియుండును, బిందూర్ధ్వకర్ణికాభేద్యగతులన్ = బిందు
స్థానమునకు పైనున్నకర్ణికను భేదింపదగినరీతులచేతను,
బెరసి=ప్రకాశించి, గతులన్=రీతులచేతను, కంబుజాల
=కంఠనాళమందు, గోరటువర్ణంబు=ఇంద్రియములను కా
పాడునట్టియాకృతి కలదియును, జ్వాలసూర్యమరీచిస్థజాత
మగుచున్ =పరమాణుస్వరూపమైనది యగుచు, బ్రహ్మబిల
ము=బ్రహ్మరంధ్రము, పహులనైదింటన్ =పంచాశద్వర్ణా
త్మకత్వముచేత, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ సకలమంత్రములకును మూలాధారమగుపరిపూ
ర్ణము సుషుమ్నయై ప్రకాశించియుండును. మూలప్రకృతి
యొక్క ఆకారరహితరూపమగు పరిపూర్ణము సుషుమ్నయై
వెలయుచుండును. శరీరములయందు సహజముగానుండె

ము హంసస్వరూపమగు పరమాత్మ సుషుమ్నయై యొప్పా చుంచును. సమస్తప్రాణులకు మూలాధారమగు పరిపూర్ణము సుషుమ్నమని చెప్పఁబడును. పైగానుండెడి కర్ణికను భేదించి కంఠనాళమందుండి యింద్రియములను కాపాడుచు పరమాణుస్వరూపమై పంచాశద్వర్ణాత్మకత్వము చేత బ్రహ్మరంధ్రము ప్రకాశించును.

☞ జాలసూర్యమరీచిస్థజాతము:—జాలసూర్యమరీచిస్థం యచ్ఛసూక్ష్మతరంరజః తస్యవష్టాష్టమోభాగ స్త్రసణురిత్యభిధీయతే। తస్యాష్టాష్టమో భాగః పరమాణుః ప్రకీర్తితః॥ గృహరంధ్రములయందు వ్యాపించినసూర్య కిరణములలోఁ దిరుగుచుండెడి సూక్ష్మతమరేణువులో అఱవభాగముగాని యెనిమిదవభాగముగాని అణువగును. అట్టి అణువులో అఱవభాగముగాని యెనిమిదవభాగముగాని పరమాణువు. పరమాత్మ అట్టిస్వరూపుఁడని తెలియునది. మఱియును "అణోరణీయాం మహతో మహీయాన్" అను మొదలుగాఁగల శ్రుతులను తెలియునది.

8. సీ॥ బిందూర్ధ్వకుండలై భేద్యమాచిచ్ఛక్తి
యాధారమూలమందమరియుండు

సమరియుండినయట్టి యష్టాష్టదళమధ్య
ప్రణవంబుహంసమై ప్రబలియుండు
ప్రబలియుండినయట్టి పంచార్ణవంబులే
ప్రాసాదచిచ్చంద్ర చంద్రికగును
చంద్రికాహారంబు గలచకోరంబుతో
మనసాదికరణైక మండలంబు
అంబుజాంతస్థనిటల షట్కాంబుజముల
కంబుజాంబూనదగ్రావ కందరమున
కందరావాసమైన చిత్కందరమున
పదుల నైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ బిందూర్ధ్వకుండలై = బిందుస్థానమునకు ఊర్ధ్వ భాగమునందలి సుషుమ్నారూపమై, భేద్యమా=భేదింపం దగినదైన, చిచ్ఛక్తి=చిచ్ఛక్తి, ఆధారమూలమందుర్=మూలాధారచక్రమందు, అమరియుండుర్=ఒప్పియుండు ను,అమరియుండినయట్టి=చక్రమైయున్న, అష్టాష్టదళమ ధ్యర్=పద్మముయొక్క అష్టదళములమధ్యను,ప్రణవంబు= ప్రణవము,హంసమై=హంసస్వరూపమై, ప్రబలియుండుర్ =అతిశయించియుండును, ప్రబలి=అతిశయించి, యుండిన

యట్టి=ఉన్నటువంటి, పంచార్ణవంబులే=పంచసముద్రములే—అనగా పంచరంగులే, ప్రాసాదచిచ్చంద్రచంద్రిక=ఉపరిభాగమందలి చిత్తుఅనియెడు చంద్రునియొక్క ప్రకాశము, అగును=అగును, చంద్రికాహారంబుగలచకోరంబులో=వెన్నెలలేయాహారముగాఁగలచక్రవాకపక్షులవలె, మనసాదికరణైకమండలంబు=ఉండెడిమనస్సు మొదలుగాఁగలయింద్రియంబులకు ఆధారస్థానమై, అంబుజాంతస్థ నిటలషట్కాంబుజములన్=కమలములలోపల శ్రేష్ఠమైన మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను షట్కమలములచేతను, కంబుజాంబూనదగ్రావకందరమునన్ =కంఠమునందలిబంగారమువంటిసుషుమ్నముగలగుహచేతను, కందరావాసమైన చిత్కందరమునన్=గుహాలకునివాసమగునట్టి ఆత్మగుహచేతను, పదులనైదింటన్ =పంచాశద్వర్ణములచేతను, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ బిందుస్థానమునకు ఊర్ధ్వభాగమునందలి సుషుమ్నారూపమై భేదింపఁదగినదైన చిచ్ఛక్తి మూలాధారచక్రమందు చక్కఁగనుండును. పద్మముయొక్క అష్టదళ

ములమధ్యను ప్రణవము హంసస్వరూపమై అతిశయించి యుండును. పంచరంగులే ఉపరిభాగమందలి చిత్తు అనియె డు చంద్రునియొక్క ప్రకాశము అగును. చక్రవాకపక్షుల కువెన్నెలవలె మనస్సుమొదలుగాఁగల యింద్రియంబుల కుసంతోషమును కలుగఁ జేయుస్థానమై, షట్కమలముల చేతను కంఠమునందలి సుషుమ్నముగల గుహచేతను గు హాలలో శ్రేష్ఠమగు ఆత్మగుహచేతను పంచాశద్వర్ణముల చేతను బ్రహ్మరంధ్రము ప్రకాశించును అని తాత్పర్యము.

9. సీ॥ శతపత్రకర్ణికా స్థితస్వర్ణకోశాగ్ర
ము న్మనిమణిదీప్య చి న్మయంబు
చిన్మయానందాఖ్య చిరచిరు జ్జ్వలసుధా
కోశేయపరిపూర్ణ కంకణంబు
కంకణాంతరదీప్య కాలానలాభాస
మరుదగ్నిరవిశశి మండలంబు
మండలాష్టకమధ్య మంథానసంచార
మున్మనీచిచ్ఛక్తి యుద్భవంబు
అంబుధరమధ్యనీలాంబు రాబ్జపూర
పూరకాధారసమపూర్ణ పుష్పభూరి

భూరిదళమూలకుంభకాంభోజమధ్య
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ శతపత్రకర్ణికాస్థితస్వర్ణకోశాగ్రము=నూఱుదళములుగలపద్మముయొక్క దుద్దునందున్న హిరణ్మయకోశముయొక్కయగ్రభాగము, ఉన్మనీమణిదీప్య చిన్మయంబు ఉన్మనీయనుమణిచేత అనఁగా సుషుమ్నచేత ప్రకాశించెడు చిన్మయాకారము, చిన్మయానందాఖ్యచిరచిదుజ్జ్వల సుధాకోశేయపరిపూర్ణకంకణంబు=చిన్మయానందము అనఁగా చిత్తువలనఁగలిగినయానందము అనుపేరుకల అనాదిసంబంధమగు చిత్తు(మాయ) చేత ప్రకాశించుచున్నయమృతము స్రవించెడు కోశేయముచేత నిండిన బిందుస్థానము, కంకణాంతరదీప్య కాలానలాభాస మరుదగ్నిరవిశశి మండలంబు=బిందుస్థానముయొక్క మధ్యయందుఁ బ్రకాశించుచున్న కాలాగ్నివలె ప్రకాశించెడు వాయు మండలము అగ్నిమండలము సూర్యమండలము చంద్రమండలములు కలసి, మండలాష్టకమధ్య మంథానసంచారము=ఎనిమిదివిధములయిన మండలములయొక్క మధ్యయందు కవ్వమువలెఁ దిరుగుచున్న, ఉన్మనీచిచ్ఛక్తి యుద్భవంబు=

ఉన్మనీయనెడు చిచ్ఛక్తియొక్క పుట్టువుకలది, అంబుధర మధ్య=కంటెయొక్క మధ్యను, నీలాంబరాబ్జపూర=నల్లని కమలముతో నున్నది, పూరకాధార=పూరించుటకు ఆధారమైనదియును, సమపూర్ణ=సమముగానిండినదియును, పుష్పభూరి=సువర్ణ పుష్పమువంటిదియును, భూరిదళమూల కుంభకాంభోజమధ్య=స్వర్ణదళములయొక్క మొదటకుంభకమును కలిగించునట్టి పద్మమధ్యభాగముకలది అయిన, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, పదులనైదింటన్=పంచాశద్వర్ణములచేత, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ నూఱుదళములుగల పద్మముయొక్క దుద్దునందున్న హిరణ్మయకోశముయొక్క యగ్రభాగమే సుషుమ్నచేతఁ బ్రకాశించెడి చిన్మయాకారము. చిన్మయాసంగదమగు అనాదిసంబంధమగు మాయచేతఁ బ్రకాశించెడు అమృతమును కలిగించునట్టి కాశేయముచేత నిండిన బిందుస్థానము. ఆబిందుస్థానముయొక్క మధ్యయందుఁ బ్రకాశించుచున్న కాలాగ్నివలెనుండు వాయుమండలము అగ్నిమండలము సూర్యమండలము చంద్రమండలములుకలది. ఎనిమిదివిధములయిన మండలములయొక్క మధ్యయందు

కవ్వమువలెఁ దిరుగుచుండెడి చిచ్ఛక్తియొక్క పుట్టుకకు స్థానమైనది. కంటియొక్క మధ్యను నల్లనికమలమువలె నున్నది. పూరించుటకు ఆధారస్థానమైనది. నమముగానిండి నదియును సువర్ణపుష్పమువంటిదియును, స్వర్ణదళముల యొక్క మొదట కుంభకమునుగలిగించునట్టిపద్మమధ్యభాగముకలది అయినబ్రహ్మరంధ్రము పంచాశద్వర్ణములచేతఁ బ్రకాశించునని తాత్పర్యము.

10. సీ॥ ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
యున్నచిచ్ఛక్తి యుద్భవంబు
ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
ప్రాసాదచిచ్ఛక్తి ప్రాభవంబు
ప్రణవజ్యోతిస్తంభప్రభమధ్యపటలంబు
పరహంసమాసీన పంకజంబు
ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
సకలజీవాధార సంభవంబు
ప్రణవజ్యోతిర్మయప్రభలచే ప్రబలమగుచు
ప్రబలతరమైన ప్రతిఫల ప్రమదమగుచు

ప్రమదసందోహాశివకళా ప్రవిమలముగ
పదములనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు=ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, ఉన్మనీచిచ్ఛక్తియుద్భవంబు=ఉన్మనీయనెడుచిచ్ఛక్తియొక్క పుట్టువునకుస్థానము. ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు = ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, ప్రాసాదచిచ్ఛక్తి ప్రాభవంబు=మేడయందుండెడి చిచ్ఛక్తియొక్క మహిమకలది, ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు = ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్కమధ్యభాగము, పరహంసమాసీనపంకజంబు=పరమును దెలుపునట్టిహంస స్వరూపము నివసించెడు కమలము, ప్రణవజ్యోతిస్తంభప్రభమధ్యపటలంబు = ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్కమధ్యభాగము, సకలజీవాధారసంభవంబు=సమస్తమగు జీవులయొక్కయును పుట్టుకకు ఆధారము, ప్రణవజ్యోతిర్మయప్రభలచే = ప్రణవమనియెడు జ్యోతిర్మయములయిన కాంతులచేతను, ప్రబలము=అధికమైనది,

అగుచుఁ = అయినదగుచు, ప్రబలతరము=మిగులనధికము, ఐనప్రతిఫలప్రమదము=అయినట్టి ప్రతిఫలముచేత సంతోషించినది, అగుచుఁ=అయినదగుచు, ప్రమదసందోహశివకళాప్రవిమలముగఁ=అధికములయిన సంతోషసముదాయమునుకలిగించునట్టిశివకళచేత నిర్మలమైనదిగానగుచు,బ్రహ్మబిలము= బ్రహ్మరంధ్రము, పదములనైదింటఁ=పంచాశద్వర్ణములచేత, శోభిల్లుఁ=ప్రకాశించును.

తా॥ ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగమే ఉన్మనీయనెడు చిచ్ఛక్తిపుట్టువునకు స్థానము. అదియే ప్రాసాదచిచ్ఛక్తియొక్క మహిమకలది. అచ్చటనే పరమునుదెలుపునట్టి హంసస్వరూపము నివసించెడు కమలము. మఱియును సమస్తమగు జీవులయొక్కయును పుట్టుకకు అదియే ఆధారము. ప్రణవమనియెడు జ్యోతిత్రయములయిన కాంతులచేతను అధికమైనదగుచు ప్రతిఫలముచేత సంతోషించినదగుచు అధికములయిన సంతోషసముదాయమును కలిగించునట్టి శివకళచేత నిర్మలమయినదిగానగుచు బ్రహ్మరంధ్రము పంచాశద్వర్ణములచేత ప్రకాశించునని తాత్పర్యము.

చూర్ణిక.

శ్రీమదఖండ సచ్చిదానంద నిత్య పరిపూర్ణ దహ
రాకాశసూక్ష్మరంధ్రాంతర్గతవిహారణచిద్గంగాగర్భసంభూత
చిన్నీరజకర్ణికాకుహారజనితే। హంసాక్షరసమూహితే॥ ౧

శాంభవీబింబసంభూత చిద్బిందు సింధు వీచీ సముజ్జని
త డిండీరఖండాగ్ర పరమసుఖాసనాసీన హంసముఖనిశ్వా
సప్రణవకుండలీ ముఖమండల మండితహృదయపుండరీకా
ఖండలే। సోమసూర్యాగ్నిమండలే॥ ౨

ఏతదూర్ధ్వ బ్రహ్మాండరంధ్రస్థానాగ్ని సూర్యచంద్ర జ్యోతి
ర్మండలాంతర్గతాసంఖ్యాతసహస్రగణారోహణాక్షర సహ
స్రదళపద్మకర్ణికావిలీనమానే। అపరిమితవిమానే॥ ౩

ఆధార స్వాధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞే
య పశ్చిమాపరసోమ సూర్యాగ్న్యాత్మాకాశ వాయ్వగ్ని
సలిలపృథివ్యాది బిందు ధాతుక్షేత్ర సూత్ర కళావిద్యా
పరిపూర్ణాత్మేశ్వర సుసంయోగమానే విద్వజ్జన సమీచీనే॥

పీత శ్వేతర క్తహరితసిలకర్బురవిరజ విశ్వవ్యాప్తసునీల
తోయద విద్యుల్లేఖేవభాస్వర పారీణాపానసమానాదిపరి
కిరణ వ్యానోద్యానపీఠే। పశ్యల్లలాటే॥ ౫

చిన్మయానంద మన్మనోంబుజోన్మని మణిమందిరానం
దకందళసమాకీర్ణ తప్తసౌవర్ణగర్భ చింతామణీమంటప స
హస్రస్థూణసహస్రకింజల్కమానే। జగద్యోతమానే ౬

భ్రూకుటీకుటిల నిటల శుద్ధస్ఫటిక ఘటిత పట్టాంతర నవ
రత్న.శయ్యాసమాసీన చటులచిద్బిందు పీఠస్థిత శాంభవీ
చరణ సంఘృష్టమునికోటి కిరీట పతక నవరత్న రంగవల్లీ
సుశోభనాగారే। సంతతహృదంబుజవిహారే॥ ౭

శ్రీ మచ్ఛివులెంక మంచిన పండితారాధ్య వంశామృతా
బ్ధిసంపూర్ణచంద్రమా శ్రీ వీర భద్రేశ్వరచరణ చిహ్నితేజమా
ష్వాకపానమత్తమధుపాయమానమానసాంబురుహాత్మమా
లాంగుష్టగళేష్టలింగాష్ట దళపద్మకర్ణికావిలీనమానే। అప
రిమితవిమానే॥ ౮

నిత్యసర్వజ్ఞత్వాదిపరిపూర్ణ షట్కళాసంధాన ।జననిజ
రకఠోర పీడాపహరణ విరచిత చంద్రశేఖరాంతర్గతస్వా

-నుభవ నిత్యానిత్యవివేకను సంయోగసాక్షే శ్రీగురుకరుణా కటాక్షే। నమస్తేనమస్తేనమః॥

టీ॥ శ్రీమదఖండ.....జనితే—శ్రీమత్ = సంపత్కరమును, అఖండ=అఖండమును, సత్ =సత్స్వరూపమును అనఁగా భూత భవిష్య ద్వర్తమానకాలములయందును సర్వకాలసర్వావస్థలయందుండునదియును, చిత్ =స్వయంప్రకాశమును అనఁగా నితరసహాయము లేకయే తనకు దానే ప్రకాశించునదియును, ఆనంద=బ్రహ్మానందమే స్వరూపముగాఁగలదియును, నిత్య=శాశ్వతమును, పరిపూర్ణ సమస్తజంతువులయందును వస్తువులయందును పర్వతములయందును బాహ్యాభ్యంతరములయందు నిండినదియును అయిన, దహరాకాశ=హృదయాకాశముయొక్క, సూక్ష్మ రంధ్ర = అతిసూక్ష్మమగురంధ్రముయొక్క, అంతర్గత=లోపలనున్నదై, విహరణ=విహరించుచున్న, చిత్ = చిత్తమును, గంగాగర్భసంభూత=భాగీరథియందుబుట్టిన, చిత్ =చిత్తనియెడు, నీరేజ=పద్మముయొక్క, కర్ణికాకుహర=దుద్దనియెడిగుహయందు, జనితే=పుట్టినదానవును, హంసాక్షరసమూహితే= హకారబిందు సకారములచేతఁబుట్టిం

బడినదానవును, శాంభవీ.....పుండరీకాఖండ లే—శాంభవీబింబ=మాయా బింబమువలన, సంభూత=పుట్టిన, చిద్బిందు=చిద్బిందుమనసయొక్క, సింధు=సింధునదియొక్క, వీచీ=అలలచేత, సముజ్జనిత=పుట్టింపఁబడిన, డిండీర=నురుగుయొక్క, ఖండ = తునుకలయొక్క, అగ్ర=అగ్రభాగమునందు, పరమసుఖాసనాసీన=విశేషముగా సుఖమునుకలిగించునట్టి యాసనమునందు నివసించియున్న, హంస=హంసస్వరూపముయొక్క, ముఖ=ముఖమండలి, నిశ్వాస=నిశ్వాసవాయువులుకల, ప్రాణవకుండలీ=ప్రాణవకుండలియొక్క, ముఖమండల=ముఖమండలమునందు, మండిత=అలంకరింపఁబడిన, హృదయపుండరీకాఖండ లే=అఖండమైన హృదయపుండరీకముకలదానవును, సోమసూర్యాగ్నిమండలే=చంద్రసూర్యాగ్నులయొక్క మండలములుకలదానవును, ఏతదూర్ధ్వ.....లీనమానే—ఏతదూర్ధ్వ = ఈ ప్రాణవకుండలికి పై భాగమునందున్న, బ్రహ్మరంధ్రస్థాన=బ్రహ్మరంధ్రస్థానమునందలి, అగ్ని=అగ్నియొక్కయును, సూర్య=సూర్యునియొక్కయును, చంద్ర=చంద్రునియొక్కయును, జ్యోతిర్మండల=ప్రకాశమండలముయొక్క, అంత

ర్గత=లోపలనున్న, అసంఖ్యాత=లెక్కలేని, సహస్ర=వేల యొక్క,గణ=సముదాయముయొక్క, ఆరోహణ=ఎక్కుటలుగల, అక్షర=అక్షరములతో, సహస్రదళ=వేయిదళములుగల, పద్మ=పద్మముయొక్క, కర్ణికా=దుద్దునందు, విలీనమానే=అణఁగియున్నదానవును, అపరిమితవిమానే= అసంఖ్యాతములయిన విమానములుగలదానవును, ఆధార ......యోగమానే—ఆధార=ఆధారము, స్వాధిష్ఠాన= స్వాధిష్ఠానము, మణిపూరక=మణిపూరకము, అనాహత= అనాహతచక్రము, విశుద్ధ=విశుద్ధచక్రము,ఆజ్ఞేయ=ఆజ్ఞాచక్రము, పశ్చిమ=పశ్చిమభాగము,అపర=అపరభాగము, సోమ=చంద్రుఁడు,సూర్య=సూర్యుఁడు,అగ్ని=అగ్ని,ఆత్మ= ఆత్మము,ఆకాశ=ఆకాశము, వాయు=వాయువు, అగ్ని= అనలము,సలిల=ఉదకము, పృథివి=భూమి, ఆది=మొదలుగాఁగల,బిందు=బిందువు, ధాతు=ధాతువు, క్షేత్ర=క్షేత్రము,సూత్ర=సూత్రము, కళా=కళలు,విద్యా=విద్యలు, వీనియందు పరిపూర్ణ=నిండిన, ఆత్మేశ్వర=ఆత్మారామునియొక్క, సుసంయోగమానే=చక్కనిసంబంధము కలదానవును, విద్వజ్జనసమీచీనే=పండితజనమునకు యుక్తమైనదాన

